# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people


## మహబూబాబాద్ ఆర్డీఓగా రాజేశ్వరి

అక్షరదర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిని(ఆర్డీఓ)గా ఎం రాజేశ్వరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గుమ్మంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేసిన ఆమె బదిలీపై మహబూబాబాద్ ఆర్డీఓగా వచ్చారు. రాజేశ్వరి ముందుగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ని మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేశారు. అనంతరం విధుల్లో జాయిన్ అయ్యారు.




ఆదివారం 7, జూన్ 2026 సంపుటి :03 సంచిక :118 పేజీలు :05 వెల ₹5


## రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్, జీడబ్లుఎంసీ ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయి
- ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణపై సమావేశం

02






# ప్రత్యామ్నాయ పంటలు పండించాలి

- కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి
- కేవలం నాలుగైదు పంటల సాగుతో ప్రజలపై ఒత్తిడి పెరుగుతుంది
- రైతును రాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం
- కోహెడ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

04

కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, అందుకు ప్రత్యామ్నాయంగా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ప్రత్యామ్నాయ పంటలను పండించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రైతులను కోరారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్, కోహెడలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ కు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. పండ్ల మార్కెట్ తో పాటు సమీకృత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపలి ప్రాంతంలో 1.34 కోట్ల జనాభాతో వేగంగా విస్తరించిన నేపథ్యంలో ఈ ప్రాంత అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయిలో సమీకృత పండ్ల మార్కెట్ ను నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చెప్పారు. "రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలకు ఏం కావాలన్నా ఇక్కడికి వస్తే అన్నీ అందుబాటులో ఉండే విధంగా 240 ఎకరాల్లో రూ.2,300 కోట్లతో అత్యాధునిక వసతులతో మార్కెట్ ను నిర్మిస్తున్నామని చెప్పారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం తర్వాత ఈ మార్కెట్ కు అంతర్జాతీయ గుర్తింపు వస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. 30, 40 ఏండ్ల కిందట పండ్లు, కూరగాయల పంటల సాగుతో రంగారెడ్డి జిల్లా కళకళలాడిందని గుర్తుచేశారు. రంగారెడ్డి జిల్లా రైతులు కష్టపడి హైదరాబాద్ ప్రజలకు పండ్లు, కూరగాయలు, పాలు సరఫరా చేసేవారని, రియల్ ఎస్టేట్ విస్తరణతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పారు. - అక్షరదర్బార్, హైదరాబాద్



## మహిళల భద్రత పోలీసుల లక్ష్యం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: మహిళ భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రెవిన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ధర్మసాగర్ మండలం పెండ్యాల గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామస్తులను ఉద్దేశించి ఆయన ముందుగా మహిళ భద్రత గురించి మాట్లాడారు. ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిపోవాలని, ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగిపోవాలని, మహిళలు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆత్మ విశ్వాసం అవసరమని పేర్కొన్నారు. మహిళల భద్రతకు షీ టీం విభాగం పనిచేస్తుందని, ఎవరైనా వేధింపులకు పాల్పడితే మౌనం వీడి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, పిల్లల అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని సీపీ చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు బాధ్యాయుతంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించగలమని సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ధర్మసాగర్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్ రావు, స్థానిక సర్పంచ్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సర్వం సిద్ధం
- నిరంతరాయంగా 24 గంటల పాటు పంపిణీ..
- లక్షలాదిగా తరలిరానున్న ఆస్తమా వ్యాధిగ్రస్తులు.. భారీ ఏర్పాట్లు

05

# ప్రభుత్వం ఖర్చు చేసి నాటిన వందలాది మొక్కలు అగ్నికి ఆహుతి

- చెట్లు, ఆకులు, కొమ్మలు కోల్పోయి ఎండిపోయే పరిస్థితి
- పచ్చగా కళకళలాడిన ఆ ప్రదేశాలు కాలి బూడిదగా మారుతున్నాయి
- సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం
- చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు

అక్షర దర్బార్, శాయంపేట : ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి నాటిన మొక్కలు క్షణాల్లో బూడిద కావటం వలన గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాయంపేట మండలంలోనీ ఆయా గ్రామాల్లలో వరి కోతలు,మొక్కజొన్న పంటల ముగిసిన అనంతరం రైతులు తమ చేనులలో పంట వ్యర్థాలను కాల్చుతున్నారు. ఇలా కాల్చడం వలన ఆ మంటలు వ్యాపించి గ్రామాలలోని రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లు కాలి బూడిదవుతున్నాయి. ప్రభుత్వం లక్షల రూపాయల ఖర్చు చేసి నాటిన మొక్కలు కాలి బూడిద కావడానికి స్థానికులు,ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో ప్రభుత్వం ఖర్చు చేసి నాటిన వందలాది మొక్కలు అగ్నికి మంటలు వేగంగా వ్యాప్తి చెందడంతో రహదారి ప్రక్కన ఉన్న చెట్లు పూర్తిగా కాలిపోయి ఎండిపోతున్నాయి.కొన్ని చెట్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి.మరికొన్ని చెట్లు ఆకులు, కొమ్మలు కోల్పోయి ఎండిపోయే పరిస్థితి చేరుకున్నాయి.దీంతో పచ్చగా కళకళలాడిన ఆ ప్రదేశాలు కాలి బూడిదగా మారింది.చెట్లు కాలిపోవడంతో మరీ ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వీటిపై సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్తలు, వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైనదని గ్రామాల ప్రజలు, ప్రయాణికుల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



# ప్రాణం పోసుకుంటున్న ప్రజా గాయకుడు గద్దర్ ప్రతిమ

- బొమ్ములూరులో సిద్ధమవుతున్న 16 అడుగుల కాంస్య విగ్రహం
- భూపాలపల్లిలో ప్రతిష్ఠకు ఏర్పాట్లు



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: ఎన్నో అరుదైన విగ్రహాల తయారీకి చిరునామాగా మారిన కృష్ణాజిల్లా బాపులపాడు మండలం బొమ్ములూరులోని సాయిబాబా మెగా శిల్పశాలలో ప్రజా గాయకుడు, ఉద్యమకారుడు గద్దర్ కాంస్య విగ్రహం శిల్పుల చేతిలో అపురూపంగా రూపుదిద్దుకుంటోంది.

**రూ.35 లక్షలతో 16 అడుగుల విగ్రహం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజాప్రతినిధుల కోరిక మేరకు కొన్ని వారాలుగా గద్దర్ విగ్రహ తయారీ పనులు జరుగుతున్నాయి. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠించేందుకు వీలుగా రెండు టన్నుల బరువు, 16 అడుగుల ఎత్తుతో కూడిన భారీ కాంస్య విగ్రహాన్ని రూ. 35 లక్షల వ్యయంతో సిద్ధం చేస్తున్నారు.

**పనులు దాదాపు పూర్తి**

భూపాలపల్లి ఎమ్మెల్యే సూచనల మేరకు విగ్రహాన్ని తయారు చేస్తున్నామని, దాదాపుగా పనులు కొలిక్కి వచ్చాయని శిల్పశాల నిర్వాహకుడు ప్రసాద్ తెలిపారు. గద్దర్ హావభావాలు, ఆయన పాట పాడుతున్న భంగిమ ఉట్టిపడేలా విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు.

**అభిమానుల ఎదురుచూపు**

16 అడుగుల గద్దర్ విగ్రహం అతిత్వరలో అధికారికంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజలకు కనువిందు చేయనుంది. ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహ ఏర్పాటు కోసం ఆయన అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో, పీడిత ప్రజల పక్షాన నిలిచి తన గొంతు వినిపించిన గద్దర్ విగ్రహం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఏడీఎంసీ పోస్టును ఎలా నియమిస్తారు


- బీఆర్ఎస్ మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ



నర్సంపేట, అక్షర దర్బార్ : పట్టణ మున్సిపల్ పరిధిలో ఎడిఎంసి (అసిస్టెంట్ డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్) గా ఎలాంటి అర్హత లేని వారిని నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నోటిఫికేషన్ లేకుండా ఎలా నియమిస్తారో తెలుపాలని. బీ ఆర్ ఎస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ కోరారు. శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని స్వయం సంఘాలుగా ఏర్పడి పట్టణ సమాఖ్య టిఎల్ఎఫ్ పరిధిలో 51 ఎస్ ఎల్ ఎఫ్ సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ సంఘాల ఆర్థిక లావాదేవీలు చూడడానికి మహిళలను చైతన్యవంతులు గా చేయడానికి ఆర్పీలు ఉంటారు. వీరిపై పర్యవేక్షణ చేయడానికి ఏ డి ఎం సి, డి ఎం సి లు ఉంటారు. గతంలో పని చేసిన ఏడిఎంసీ బదిలీపై వెళ్లారు తమ స్థానంలో కొత్తగా జనగామ నుండి ఏడిఎంసి వాణిశ్రీ గారు బదిలీపై నర్సంపేట మున్సిపాలిటీకి వచ్చారు కానీ ఆమెను జాయిన్ కావద్దని మున్సిపల్ కమిషనర్ పాలకవర్గం హుకుం జారి చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో ఉంటూ జీతం తీసుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు ఏడిఎంసీగా నిన్నటిదాకా టిఎల్ఎఫ్ అధ్యక్షురాలుగా పనిచేసిన నీరుజనను నియమించాలని కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ చెప్పడంలో ఆంతర్యమేంటని ఏ డి ఎం సి పోస్టు ఏమైనా నామినేటెడ్ పోస్ట అని ప్రశ్నించారు. కొత్త పోస్టు మంజూరు కావాలంటే హైదరాబాద్ మెప్మా నుండి జిల్లా కలెక్టర్ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వాలి ఏడీఎంసీ క్వాలిఫికేషన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ లో సోషియాలజీ డిపార్ట్మెంట్ లేదా ఎమ్మెస్ డబ్ల్యు తో పాటు పి జి డి సి ఏ చేసి కనీసం ఐదు సంవత్సరాల అనుభవం గ్రూపుల మీద ఉండాలి ఇలాంటి నిబంధనలను పాతరెసి టీఎల్ఎఫ్ ఓబీకి సమాచారం ఇవ్వకుండా రాజీనామా చేసి, గత రెండు సంవత్సరాలుగా టీఎల్ఎఫ్ లో జరిగిన ఆర్థిక లావాదేవీలపై సోషల్ ఆడిట్ నిర్వహించి మహాసభ జరుపకుండా ఎలా రాజీనామా చేసి ఎడిఎంసి బాధ్యతలు తీసుకుంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ ద్వారా అర్హులను నియమించాలని లేకుంటే బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయిని సునీత, విజయ రాణి, స్వరూప, రేణుక, పద్మ, లింగమ్మ పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది దై నంపెల్లి రజనీకర్ కూతురు పల్లవి ఇటీవల అకాల మరణం చెందగా బాధలో ఉన్న కుటుంబానికి పాలకవర్గం అండగా నిలిచింది.మృతురాలి కుటుంబానికి మనోధర్యం కల్పించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున 10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జి ఐలయ్య మాట్లాడుతూ సిబ్బంది కుటుంబంలో జరిగిన ఈ విషాదం మనందరినీ కలిచి వేసింది గ్రామపంచాయతీ పాలకవర్గం ఎల్లవేళల వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజారామ్ ఉప సర్పంచ్ తుడుం రాజు వార్డ్ సభ్యులు ప్రవీణ్ కుమార్, ప్రతాప్, ప్రమీల, రాజు, సాయి లక్ష్మి , మహేందర్, రమేష్, హారతి, పద్మ, స్వప్న, స్రవంతి, చిట్టి రెడ్డి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సాయిరాంను సన్మానించిన ఈవీ



అక్షరదర్బార్, హనుమకొండ: ఇటీవల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టు ఊట్కూరు సీతారామారావు (సాయిరాం)ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సామాజిక కార్యకర్త ఈవీ శ్రీనివాస్‌రావు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా సాయిరాంకు ఆయన అభినందనలు తెలియజేసి, జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# పరకాలలో బీఆర్ఎస్‌కు షాక్

- వెల్లంపల్లి గ్రామంలో భారీగా బీజేపీలో చేరికలు
- ఈటెల సమక్షంలో కాషాయ కండువాలు

అక్షరదర్బార్,పరకాల: పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పరకాల రూరల్ మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన సభ్యులకు కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీజేపీలో చేరిన వారిలో బీఆర్ఎస్ వార్డు సభ్యుడు తాళ్ల మురళి, గ్రామ కార్యదర్శి తక్కలపల్లి కిరణ్, యువజన అధ్యక్షుడు బండి శివ, ప్రధాన కార్యదర్శి మారబోయిన సదానందం, ముదిరాజ్ కుల పెద్ద ఐరాబోయిన స్వామితో పాటు బొజ్జం వంశీ, ఎండీ అంజాద్, గుర్రం నాగరాజు, తక్కలపల్లి మొగిలి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే కార్యకర్తలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షుడు కాసాగాని రాజకుమార్, గీసుకొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్, సంగెం మండల అధ్యక్షుడు దామరుప్పుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. భారీ చేరికలతో పరకాల నియోజకవర్గంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# బడీడు పిల్లల్ని బడిలోకి పంపించాలి

○ **నైన్ పాకలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట**

అక్షర దర్బార్, చిట్యాల: బయలు పిల్లలందరినీ బడిలోకి పంపించాలని కోరుతూ చిట్యాల మండలం నయనతార గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నైన్ పాక గ్రామ శివారులో ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశంలో గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.ఊర్మిళ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.తిరుపతయ్య బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి బడి ఈడు పిల్లలందరూ కూడా ప్రభుత్వ బడిలో నమోదు కావాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు కొత్తగా విద్యార్థులకు 21 వస్తువులతో కూడినటువంటి కిట్టును బ్రేక్ ఫాస్ట్ ను కూడా ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తుందని తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలల యొక్క పనితీరును వసతులను తల్లిదండ్రులు అందరు కూడా పరిశీలించి సలహాలు సూచనలు ఇవ్వాలని మీ పిల్లల భవిష్యత్తు కొరకు ఉపాధ్యాయులందరము కూడా కష్టపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డి రాములు వార్డ్ మెంబర్స్, ఉపాధ్యాయులు కే.ప్రవీణ్ కుమార్, ప్రసాద్ సిఆర్పి తిరుపతి యువజన సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల హక్కుల సాధనకు కాళేశ్వరం వేదిక

○ **జూన్ 9న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా జర్నలిస్టుల సమావేశం**

○ **అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్**




అక్షర దర్బార్, భూపాలపల్లి: జర్నలిస్టుల వృత్తి భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు జిల్లాలోని పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలనే లక్ష్యంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9న కాళేశ్వరంలో జిల్లా స్థాయి జర్నలిస్టుల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు జరగనున్న ఈ మహాసభకు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుమాధవ్, కంకనాల సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, గృహ స్థలాల కేటాయింపు, పెన్షన్, బీమా సదుపాయాలు, సంక్షేమ పథకాలు, వృత్తిపరమైన సమస్యలు, మీడియా రంగంలో నెలకొంటున్న సవాళ్లు, డిజిటల్ మీడియా యుగంలో జర్నలిస్టుల బాధ్యతలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై తీర్మానాలు ఆమోదించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఒకే వేదికపై చర్చించి వాటి పరిష్కారానికి సమిష్టి పోరాట కార్యాచరణ రూపొందించడంతో పాటు సంఘ బలోపేతం, సభ్యత్వ నమోదు, జర్నలిస్టుల ఐక్యత, వృత్తి గౌరవ పరిరక్షణ, యువ జర్నలిస్టులకు ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన, వృత్తి పరిరక్షణ దిశగా కీలక మైలురాయిగా నిలవనున్న ఈ మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులందరూ పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, అభిప్రాయాలు, సూచనలు వెల్లడించి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మహిళలు కోటీశ్వరులుగా ఎదగడానికి ప్రభుత్వం పూర్తి సహకారం

○ **నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

○ **పాలు కూరగాయల ఉత్పత్తితో ఆదాయాన్ని పొందవచ్చు**

దుగ్గొండి, అక్షర దర్బార్ : కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా ఎదగడానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. శనివారం దుగ్గొండి మండలం మహ్మదాపురం, మర్రిపల్లి, మల్లంపల్లి, గుడిమహేశ్వరం గ్రామాలలో గ్రామ ఐక్య మహిళ సంఘాల భవనాలు, మల్లంపల్లి గ్రామంలో ఎస్ సి కమ్యూనిటీ హాల్, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం 99వ రోజు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి చెందడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి మహిళను కోటీశ్వరాలను చేయాలని సంకల్పంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ప్రతి మహిళా సంఘం కోటి రూపాయలతో వ్యాపారం చేయాలని తద్వారా గ్రామాలు అభివృద్ధి జరుగుతాయన్నారు. సమాజంలో ప్రతిదీ కలుషితమైపోయిందని కూరగాయలు పాలు నూనె వంటి నిత్యవసర సరుకులు విషపూరితంగా మారి వంద మందిలో 40 మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా తమ తమ గ్రామాలలో పురుగుమందులు లేని పంటను పండిస్తూ పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తూ మనం ఆరోగ్యంగా ఉండుకుంటూ గ్రామాలను అభివృద్ధి చేస్తూ ఆర్థికంగా బలపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సర్పంచులు,ఉప సర్పంచులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు సమస్యలపై గ్రామసభ తీర్మానం

○ **సర్పంచ్‌కు ప్రతిని అందజేసిన వరికెల కిషన్‌రావు**




అక్షరదర్బార్, నడికూడ: హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామసభలో రైతుల సమస్యలపై ప్రత్యేక తీర్మానం ఆమోదించారు. పంటలకు గిట్టుబాటు ధర, సాగునీటి సౌకర్యాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాల సరఫరా తదితర అంశాలను తీర్మానంలో పొందుపరిచారు.రైతుల తరపున తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు తీర్మాన ప్రతిని గ్రామ సర్పంచ్‌కు అందజేశారు. రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. గ్రామసభ నిర్ణయాలను అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలే అత్యంత కీలకం

○ **చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్**



అక్షర దర్బార్ చిట్యాల: నేరాల నియంత్రణకు భద్రత పర్యవేక్షణకు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు అత్యంత కీలకమని చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ గారు తెలిపారు. చిట్యాల మండల పరిధిలోని ఏడు గ్రామాలలో శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభలలో చిట్యాల మండల పోలీస్ బృందం చురుగ్గా పాల్గొని, ప్రజలకు వివిధ సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమానికి చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ మల్లేష్ చిట్యాల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ పోచంపల్లి సతీష్‌గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఐ గ్రామ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. గ్రామాల పరిధిలో నేరాల నియంత్రణకు, భద్రతా పర్యవేక్షణకు సిసి కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. ప్రతి గ్రామం సిసి కెమెరాల నిఘా నీడలోకి రావడం ద్వారా శాంతిభద్రతలను పటిష్టంగా కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. సమాజానికి పెను ముప్పుగా మారిన డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం, రవాణాపై యువత, గ్రామస్థులు అ ప్రమ త ్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల రొంపిలో దిగి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సభలో చిట్యాల ఎంపీడీవో శ్రీమతి జయశ్రీ , గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా చల్వాయి ఎంపిక

- ములుగు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మరో గుర్తింపు
- చల్వాయి గ్రామపంచాయతీ బృందాన్ని అభినందించిన మంత్రి సీతక్క

అక్షర దర్బార్ / ములుగు: ప్రపంచ పర్యావరణ దినోత్సవం–2026 సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ విభాగంలో ఉత్తమ పనితీరు కనబర్చిన గ్రామపంచాయతీల ఎంపికలో భాగంగా ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ రాష్ట్రంలోని ఉత్తమ మూడు గ్రామపంచాయతీలలో ఒకటిగా ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చల్వాయి గ్రామ సర్పంచ్ మేకల రాధ , పంచాయతీ కార్యదర్శి బి. రాజశేఖర్లకు అవార్డును ప్రదానం చేశారు. శనివారం ములుగు జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చల్వాయి గ్రామపంచాయతీ సాధించిన ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి అవార్డుకు చల్వాయి గ్రామపంచాయతీని నామినేట్ చేసి విజయవంతంగా ఎంపిక చేయడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. అలాగే మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులను మంత్రి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో పనితీరు కనబర్చుతూ స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, గోవిందరావుపేట ఎంపీడీవో వరుణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి మమత తదితరులు పాల్గొన్నారు.




## ప్రయాణికులకు రవాణా సౌకర్యం
# మరింత సులభతరం


### పరకాల –సాధనపల్లి రూట్ లో వెళ్ళే బస్సు సర్వీసు
### ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్



అక్షర దర్బార్ శాయంపేట : పరకాల డిపోకు చెందిన ఆర్.టి.సి బస్సును పరకాల నుండి సాధనపల్లి వయా మ ందారిపేట , శాయ ంపేట , ప్రగ తి సింగారం,నూర్జహాన్ పల్లి,కాట్రపల్లి మీదుగా నడిచే కొత్త బస్సు సర్వీసును డిపో మేనేజర్‌తో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మందారిపేట,శాయంపేట, ప్రగతి సింగారం,నూర్జహాన్ పల్లి, కాట్రపల్లి,సాధనపల్లి గ్రామాల ప్రజలు చాలా కాలంగా బస్సు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నారని వారి విజ్ఞప్తి మేరకు ఈ బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఈ బస్సు సర్వీసు ప్రారంభం ద్వారా విద్యార్థులు,ఉద్యోగులు, రైతులు,వ్యాపారులు మరియు సాధారణ ప్రయాణికులకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్లు,తాగునీరు, విద్యుత్‌తో పాటు రవాణా సదుపాయాలు కూడా కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆర్.టి.సి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు పండించాలి

- కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి
- కేవలం నాలుగైదు పంటల సాగుతో ప్రజలపై ఒత్తిడి పెరుగుతుంది
- రైతును రాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం
- కోహెడ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అక్షరదర్బార్, హైదరాబాద్ : కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, అందుకు ప్రత్యామ్నాయంగా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ప్రత్యామ్నాయ పంటలను పండించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రైతులను కోరారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్, కోహెడలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్‌కు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. పండ్ల మార్కెట్‌తో పాటు సమీకృత సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపలి ప్రాంతంలో 1.34 కోట్ల జనాభాతో వేగంగా విస్తరించిన నేపథ్యంలో ఈ ప్రాంత అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయిలో సమీకృత పండ్ల మార్కెట్‌ను నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చెప్పారు. "రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలకు ఏం కావాలన్నా ఇక్కడికి వస్తే అన్నీ అందుబాటులో ఉండే విధంగా 240 ఎకరాల్లో రూ.2,300 కోట్లతో అత్యాధునిక వసతులతో మార్కెట్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం తర్వాత ఈ మార్కెట్‌కు అంతర్జాతీయ గుర్తింపు వస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. 30, 40 ఏండ్ల కిందట పండ్లు, కూరగాయల పంటల సాగుతో రంగారెడ్డి జిల్లా కళకళలాడిందని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా రైతులు కష్టపడి హైదరాబాద్ ప్రజలకు పండ్లు, కూరగాయలు, పాలు సరఫరా చేసేవారని, రియల్ ఎస్టేట్ విస్తరణతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పారు.

**విపరీతమైన ఒత్తిడి..**



ఈ ప్రాంత ప్రజలు ఏది కొనాలన్నా పక్క రాష్ట్రం నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు వస్తున్నాయని అన్నారు. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, పత్తి వంటి కేవలం నాలుగైదు పంటలను మాత్రమే పండించడం వల్ల ప్రజలపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు. స్థానిక ప్రజల సహకారంతో ప్రభుత్వం ధైర్యంగా ఈ పండ్ల మార్కెట్‌ను ప్రారంభించింది. వచ్చే రెండేళ్లలో దీన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తాం. ఈ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి నిధుల కొరత లేకుండా గ్రీన్ చానెల్‌లో విడుదల చేస్తాం. వచ్చే డిసెంబర్‌లో పనులు ప్రారంభించే విధంగా శ్రమించాలి అని మంత్రులకు సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో కాలుష్య కారక పరిశ్రమలు తెస్తామంటే, ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని, అందుకే ఆ ప్రాంతంలో ఒక మహానగరాన్ని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు పొందిన ఫార్చ్యూన్ 500 కంపెనీలను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో..**

"రిజిస్ట్రేషన్ శాఖ ప్రభుత్వానికి ఏటా రూ.15 నుంచి 16 వేల కోట్ల ఆదాయం సమకూర్చుతున్నప్పటికీ ఎవరైనా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళితే కూర్చోవడానికి కనీసం కుర్చీ కూడా ఉండదు. ఇలాంటి దుస్థితి ఉండకూడదన్న ఉద్దేశంతోనే అత్యాధునిక వసతులతో ఈ పక్కనే సమీకృత సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయానికి కూడా శంకుస్థాపన చేశాం" అని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ నగరంలో 39 సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే వాటిని 12 క్లస్టర్లుగా అత్యంత అధునాతన సదుపాయాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించుకుంటున్నామని తెలిపారు.

"అంతర్జాతీయ నగరమని మనకు మనం గొప్పలు చెప్పుకుంటే సరిపోదు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసుకున్నప్పుడే ఆ గుర్తింపు వస్తుంది. అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణం, మెట్రో విస్తరణ వంటి పనులను పూర్తి చేస్తాం" అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి జరిగిందంటే రాష్ట్రంలో అభివృద్ధి జరిగినట్టేనని, రైతును రాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని సీఎం అన్నారు.

# ధాన్యం కొనుగోలు అవకతవకలపై విచారణ చేపట్టాలి

- తాళ్ళఊకల్ గ్రామ రైతులు డిమాండ్
- మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణికి వినతి పత్రం అందజేత




అక్షరదర్బార్, మరిపెడ : మండలంలోని తాళ్ళఊకల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరిగాయని, విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన పలువురు రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ తాము ఐకేపీలో ఇటీవల ధాన్యం కొనుగోలు చేయగా లారీలో తరలించినట్లు తెలిపారు. అనంతరం 60 బస్తాల తేడా వస్తుందని మహిళ నిర్వాహకులు తమ వద్ద కట్ చేశారని తెలిపారు. అదేవిధంగా పలు సందర్భాల్లో సాకులు చెప్పి తమ వద్ద డబ్బులు వసూలు చేశారని బాధిత రైతులు ఆరోపించారు. విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోడికంటి సతీష్, మధుసూదన్, మల్లయ్య హరి నాగయ్య, కొమరమల్లు, రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ



- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సర్వం సిద్ధం
- నిరంతరాయంగా 24 గంటల పాటు పంపిణీ..
- లక్షలాదిగా తరలిరానున్న ఆస్తమా వ్యాధిగ్రస్తులు.. భారీ ఏర్పాట్లు

అక్షరదర్బార్, హైదరాబాద్: శ్వాసకోశ, ఆస్తమా వ్యాధిగ్రస్తులకు సంజీవనిగా భావించే ప్రసిద్ధ 'బత్తిని చేప ప్రసాదం' పంపిణీకి హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సర్వసిద్ధమైంది. మృగశిర కార్తెను పురస్కరించుకుని ఈ నెల జూన్ 8వ తేదీ సోమవారం రాత్రి 9:00 గంటల నుంచి ఈ పంపిణీ కార్యక్రమం అధికారికంగా ప్రారంభం కానుంది. జూన్ 8 రాత్రి ప్రారంభమై మరుసటి రోజు జూన్ 9 రాత్రి వరకు ఏకధాటిగా, నిరంతరాయంగా ఈ పంపిణీ సాగుతుందని బత్తిని కుటుంబ సభ్యులు వెల్లడించారు. దాదాపు 180 ఏళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ ఉచిత చేప ప్రసాద పంపిణీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాష్ట్ర రవాణా, హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వాకిటి శ్రీహరి, హైదరాబాద్ కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఇప్పటికే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చేశారు.

### పటిష్ట ఏర్పాట్లు

మత్స్యశాఖ ఆధ్వర్యంలో 2.5 నుంచి 3 ఇంచుల పరిమాణం కలిగిన సుమారు 1.20 లక్షల బతికున్న కొర్రమీను (ముర్రెల్) చేప పిల్లలను సిద్ధం చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం గ్రౌండ్స్‌లో 16 టోకెన్ కౌంటర్లు, 35 ప్రత్యేక చేప పిల్లల పంపిణీ కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో భారీ షామియానాలు, ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ, జలమండలి సంయుక్త ఆధ్వర్యంలో నిరంతర తాగునీటి సరఫరా (వాటర్ ప్యాకెట్లు, ట్యాంకర్లు), తాత్కాలిక శౌచాలయాలు, పారిశుధ్య నిర్వహణ పనులను ముమ్మరం చేశారు. పంపిణీ సమయాల్లో అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ ప్రత్యేక మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచింది. ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు ప్రత్యేక బస్సులను నడుపుతోంది. లక్షలాదిగా తరలివచ్చే భక్తుల నియంత్రణకు భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర నిఘా ఉంటుంది. మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా 'షీ టీమ్స్' రంగంలోకి దిగుతున్నాయి.

### వైద్య శిబిరాలు

అత్యవసర సేవల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు, ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంచారు. గుండె సంబంధిత లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సీపీఆర్ శిక్షణ పొందిన ప్రత్యేక వైద్య బృందాలు, వలంటీర్లు ఇక్కడ అందుబాటులో ఉంటారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల కోసం 'తెలంగాణ అగర్వాల్ సమాజ్' వంటి పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత వసతి, అల్పాహారం, భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు. చేప పిల్లలను మింగలేని శాకాహారుల కోసం బత్తిని కుటుంబం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. చేప పిల్లలకు బదులుగా, అదే మూలికల మిశ్రమాన్ని బెల్లంతో కలిపి ప్రత్యేక ప్రసాదంగా అందిస్తారని నిర్వాహకులు తెలిపారు.

# రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్, జీడబ్ల్యుఎంసీ ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయి
- ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణపై సమావేశం



అక్షరదర్బార్, వరంగల్: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి కోరారు. శనివారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలను మరింత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడంతో పాటు మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన, ద్వంద్వ నమోదు కలిగిన మరియు అనర్హులైన పేర్లను జాబితాల నుంచి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

### 25 నుంచి ఇంటింటి ధృవీకరణ

ఈనెల 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ఇంటింటి ధృవీకరణ ప్రక్రియలో ప్రతి రాజకీయ పార్టీ ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే పరిశీలనలో అర్హులైన ఓటర్ల నమోదు, ద్వంద్వ నమోదుల గుర్తింపు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్ల వివరాల నిర్ధారణలో సహకరించాలని కోరారు. ఎన్నికల చట్టం ప్రకారం ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గంలో, ఒకే ఓటరు నమోదు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు మిస్ కాకుండా, అనర్హుల పేర్లు కొనసాగకుండా రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లు తమ వద్ద ఉన్న గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదానికి సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని స్వీయ ధృవీకరణ (సెల్ఫ్ అటెస్టేషన్)తో సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. అనుమానాలు, సందేహాలు తలెత్తిన సందర్భంలో తహసీల్దార్లు, సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, శ్రీకాంత్, డీటీ సుభాన్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో రుతుపవనాలు

## వరి కొనుగోళ్లు వేగవంతం చేయండి

- జూన్ 9న మహిళా సమాఖ్య బస్సుల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి కావాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మరో రెండు రోజుల్లో రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యుల ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు.

### వెంటనే మిల్లులకు ధాన్యం తరలింపు..

కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన వడ్లను వెనువెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలని సీఎస్ రామకృష్ణారావు స్పష్టం చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లోనే కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

### పరేడ్ గ్రౌండ్స్ సభకు పక్కా ప్రణాళిక

జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం జరగనుందని సీఎస్ తెలిపారు. జిల్లాల నుంచి మహిళా సంఘాల సభ్యులతో బయల్దేరే బస్సులు సాయంత్రం 4 గంటలకల్లా పరేడ్ గ్రౌండ్‌కు చేరుకునేలా చూడాలన్నారు. ప్రయాణంలో మహిళలకు ఇబ్బంది కలగకుండా మార్గమధ్యంలో భోజనం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

### 'నీట్' పరీక్షకు పకడ్బందీ భద్రత

జిల్లాలో నిర్వహించనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీటితో పాటు అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల కుట్టుపనిని త్వరగా పూర్తి చేయడంపై నివేదికలు కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) నాగలక్ష్మి , డీఆర్‌డీఓ పీడీ మధుసూదన రాజు, డీఎస్ఓ రమేష్, సివిల్ సప్లైస్ డీఎం నరసింహారావు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి మదర్, ప్రొటోకాల్ సూపరింటెండెంట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

